కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య మృతికి సంతాపం

అశ్వారావుపేట/భద్రాచలం, ఫిబ్రవరి 23: బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిని దుర్మరణం పట్ల భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, అశ్వారావుపేట ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, జడ్పీటీసీ మెంబర్ చిన్నం శెట్టి వరలక్ష్మి తదితరులు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఆమె కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సమ్మక్క-సారలమ్మను దర్శించుకున్న 'రేగా'

జాతరలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 23: మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తెలంగాణ కుంభమేళా అయిన మేడారం జాతరకు శుక్రవారం హాజరయ్యారు. వన దేవతలైన సమ్మక్క-సారలమ్మలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం రాత్రి సమ్మక్క తల్లిని చిలకలగుట్ట నుంచి గద్దెల వద్దకు తీసుకొస్తున్న ఘట్టంలో భక్తుల కిటకిట నడుమ రేగా కాంతారావు తల్లిని దర్శించుకున్నారు.

సేవాలాల్ ఆశయాలను కొనసాగిద్దాం

మాట్లాడుతున్న జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత

సారపాక, ఫిబ్రవరి 23: లంబాడీల ఆరాధ్యుడైన సంత్ సేవాలాల్ మహరాజ్ ఆశయాలను కొనసాగిద్దామని జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత పేర్కొన్నారు. సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సారపాక గాంధీనగర్‌లో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జడ్పీటీసీతోపాటు నిర్వాహకులు, అతిథులు గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీశ్, పాకాల దుర్గాప్రసాద్, కనకమేడల హరిప్రసాద్, సాని కొమ్ము శంకర్‌రెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో జడ్పీటీసీ మాట్లాడుతూ.. నాటి సేవాలాల్ ఉద్యమాలే నేటి అభివృద్ధి ఫలాలకు సూచికలని అన్నారు. మండల ప్రముఖులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మువ్వా వెంకటేశ్వరరావు (లడ్డా), పేరాల శ్రీను, బానోతు హుస్సేన్‌నాయక్, తండా నాయక్ కిషన్, బావ్‌సింగ్, ఎల్.రాజు, బీమ్లానాయక్, రాంజీ, భద్రు, హనుమాన్‌నాయక్, అజ్మీరా వెంకన్న, రాంబాబు, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రగా వెంకన్న సన్నిధికి..

పాదయాత్రగా వెళుతున్న భక్తులు

అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 23: పట్టణంలోని చిన్నంశెట్టి బజార్‌కు చెందిన 15 మంది భక్తులు ఆంధ్రప్రదేశ్‌లోని ద్వారకాతిరుమలలోగల చిన్న తిరుపతికి పాదయాత్రగా వెళ్లారు. శుక్రవారం తెల్లవారుజామున బయల్దేరి, రాత్రి వేళకు అక్కడకు చేరుకున్నారు. స్వామిని దర్శించుకుని, వాహనంలో తిరుగు ప్రయాణమయ్యారు.

సాయిబాబా మందిర వార్షికోత్సవం

అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 23: మండల కేంద్రంలోని సాయినగర్ సాయిబాబా మందిరంలో శుక్రవారం నిర్వాహకులు బాబా విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. సాయినాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగా కాగడహారతి, అష్టోత్తర కలశాలతో పాలాభిషేకం, పుష్పాలంకరణ, సామూహిక సాయిచాలీసా పారాయణం, పల్లకీసేవ, పవళింపుసేవ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొనేందుకు భారీగా తరలివచ్చిన భక్తులకు పసుపులేని వీరవెంకట సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు పసుపులేటి శారద, పసుపులేటి తనూజ, నాని అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). BAJAJ RE CNG 42 FI BS VI, MODEL :2022, TS04UE 1072. 2). TATA ACE GOLD DIESEL BS VI, MODEL: 2023, TS04UE 5292, 3). APE AUTO DX BS VI, MODEL:2021, TS04UD 7607, 4). BAJAJ RE CNG 4S FI BS VI, MODEL:2022, TS04UD 9372.
Cell:9959401146
Polas Juice Point Lane, ZP Centre, Beside's Sidhardh Hospitals, Khammam.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు

సీజ్ చేసిన ఇసుకకు వేలం: తహసీల్దార్ ముజాహిద్

సారపాక/ బూర్గంపహాడ్, ఫిబ్రవరి 23: మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బూర్గంపహాడ్ తహసీల్దార్ ముజాహిద్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని తన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు అవసరమైతే కలెక్టర్ సూచనల మేరకు పీడీ యాక్టు కూడా నమోదు చేస్తామని అన్నారు. ముందుగా పెద్దమొత్తంలో జరిమానా విధిస్తామని, మళ్లీ అదే జరిగితే ఎలాంటి వారైనా ఉపేక్షించేదిలేదని స్పష్టం చేశారు. మండలంలో అనధికారికంగా నడుస్తున్న ఇసుక ర్యాంపులపై నిఘా పెట్టి ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేస్తామని అన్నారు. మండలంలో పలు గ్రామాల్లో ఉన్న ఇసుక స్టాక్ పాయింట్లను గుర్తించి సీజ్ చేస్తామని, మైనింగ్ శాఖ సూచనల ప్రకారం ఆ ఇసుకను వేలం ద్వారా విక్రయిస్తామని అన్నారు. ఐదుగురితో కూడిన కమిటీ వేసి మండలంలో ఇసుక రవాణాపై నిఘా పెట్టి ఇసుక రవాణా జరుగకుండా చూస్తామన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ రాంనరేశ్, ఆర్ఐలు ముత్తయ్య, నర్సింహారావు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్టుల పంపిణీ

టీషర్టులు అందజేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 23 : సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఈ నెల 24, 25, 26 తేదీల్లో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్ జరుగనుంది. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకుజిల్లానుంచి వెళ్తున్న క్రికెట్ జట్టుకు గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుడు, సామాజికవేత్త గుగులోత్ రూప్లానాయక్ టీషర్టులను అందించారు. వీటిని శుక్రవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతులమీదుగా క్రీడాకారులకు అందించారు. కార్యక్రమంలో జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా, మండల యువజన కాంగ్రెస్ నాయకుడు భూక్యా కిషన్, అజ్మీరా మోహన్, ధరావత్ గణేశ్, క్రికెట్ టీం కెప్టెన్ సురేశ్, ఉపాధ్యాయులు రమేశ్, నాగేశ్వరరావు, రాంకుమార్ పాల్గొన్నారు.

తిరుపతమ్మ కల్యాణానికి సర్వం సిద్ధం

ముస్తాబైన తిరుపతమ్మ ఆలయం

క్రాస్‌రోడ్డులో నేడు వైభవంగా అమ్మవారి కల్యాణం

సారపాక, ఫిబ్రవరి 23: మండలంలోని ముసలిమడుగు పంచాయతీలోని మణుగూరు – భద్రాచలం క్రాస్‌రోడ్ వద్ద కొలువైన శ్రీతిరుపతమ్మ ఆలయంలో అమ్మవారి కల్యాణమహోత్సవానికి నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. శ్రీగోపయ్య ఆర్యసమేత శ్రీతిరుపతమ్మ అమ్మవారి వార్షిక కల్యాణ మహోత్సవ కార్యక్రమం శనివారం రాత్రి 8:21 గంటలకు వైభవంగా జరుగనున్నది. కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతోపాటు స్థానిక పెద్దలు హాజరుకానున్నారు. ఈ కల్యాణ మహోత్సవంలో మాజీ సర్పంచ్ కుర్సం వెంకటరమణ, వెంకన్న దంపతులు, దేవాలయ దీక్షా గురుస్వామి కంచేటి వెంకటేశ్వరరావు దంపతులు తమ ఇళ్ల నుంచి నుంచి ఆనవాయితీగా పసుపు కుంకుమలు, పట్టువస్త్రాలు తెచ్చి సమర్పించనున్నారు. కల్యాణ మహోత్సవం అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు మర్రెబోయిన గోపాలరావుతోపాటు కంచేటి వెంకటేశ్వరరావు, నున్నా శేషగిరిరావు ఆధ్వర్యంలో అమ్మవారి కల్యాణ మహోత్సవం వైభవంగా జరుగనున్నది.

పొంచి ఉన్న ప్రమాదం

ప్రధాన రహదారి పక్కన ఏర్పడిన గుంత

జూలూరుపాడు, ఫిబ్రవరి 12: జూలూరుపాడు మండలం పడమటనర్సాపురం గ్రామ సమీపంలోని ప్రధాన రహదారి పక్కన ఏర్పడిన గుంతలు ప్రమాదభరితంగా ఉన్నాయి. గ్రామ సమీపంలోని సమ్మక్క సారలమ్మ గద్దెలు, పోస్ట్ మెట్రిక్ గిరిజన బాలికల వసతి గృహం ఎదుట రెండు ప్రాంతాల్లో ప్రధాన రహదారికి ఇరువైపులా బాగా లోతుగా రెండు పెద్ద పెద్ద గుంతలు ఉన్నాయి. కొంతకాలం క్రితం వర్షపు నీటి ప్రవాహంతో బీటీ రహదారి పక్కన మట్టి కోతకు గురికావడంతో ఈ గుంతలు ఏర్పడ్డాయి. వాహనాలు వేగంగా ప్రయాణించే క్రమంలో ఈ గుంతలు కానరాక పోవడంతో ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే ఈ మార్గంలో అవి ఎదురెదురుగా వచ్చినప్పుడు ఈ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఎదురుగా వచ్చే వాహనాలకు తగినంత మార్గం ఇవ్వడం కోసం ఎడమవైపుగా వెళ్తున్న వాహనచోదకులు తమ వాహనాన్ని కాస్తంత రోడ్డు దించేందుకు ప్రయత్నిస్తుంటారు ఈ క్రమంలో అక్కడి గుంతల్లో ఈ వాహనాల టైర్లు దిగబడుతుండంతో వాహనాలను ప్రమాదాల భారినపడుతున్నాయి. ద్విచక్రవాహనదారులైతే గాయాలపాలవుతున్నారు.

సంక్షిప్తం

వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన

ములకలపల్లి, ఫిబ్రవరి 23: స్థానిక సాంఘిక సంక్షేమ కళాశాల పదోతరగతి విద్యార్థులకు 'వ్యక్తిత్వ వికాసం'పై వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ గాజర్ల వీరభద్రం శుక్రవారం అవగాహన కల్పించారు. లయన్స్ క్లబ్ (పాల్వంచ కిన్నెరసాని) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు కేదారేశ్వరరావు, ప్రిన్సిపాల్ జ్యోతి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

పర్ణశాల, ఫిబ్రవరి 23 : మండలంలోని నల్లబల్లి గ్రామం వద్ద శుక్రవారం ఇసుక ట్రాక్టర్‌ను దుమ్ముగూడెం ఎస్సై గణేష్ పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వాహనాల తనిఖీలో భాగంగా చర్ల వైపు నుంచి వస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను తనిఖీ చేయగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను సీజ్ చేశారు.

అదనపు కలెక్టర్ పర్యటన

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 23: అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ ఎర్రుపాలెం మండలంలో శుక్రవారం పర్యటించారు. తొలుత తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో సమీక్షించారు. ఓటర్ల నమోదు, రెవెన్యూ సమస్యలు, ధరణి రిజిస్ట్రేషన్ల గురించి తహసీల్దార్ ఉషాశారదను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

యాసంగి వరి పంటల పరిశీలన

కారేపల్లి, ఫిబ్రవరి 23: మండలంలోని కోటిలింగాల సమీపంలోగల యాసంగి వరి పంటలను మండల వ్యవసాయ శాఖ అధికారి కె.ఉమామహేశ్వర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. వివిధ రకాల తెగుళ్లు వ్యాపించినట్లుగా గుర్తించారు. వీటి నివారణ చర్యలను రైతులకు వివరించారు.

పుస్తెల తాడు చోరీ

కారేపల్లి, ఫిబ్రవరి 23: దొంగలు బంగారం చోరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని నీతారాంపురం గ్రామానికి చెందిన వీరెల్లి శ్యాంసుందర్ కుటుంబం మూడు రోజుల కిందట మేడారం జాతరకు వెళ్లింది. శుక్రవారం తిరిగొచ్చేసరికి ఇంటి తలుపు తాళం పగులగొట్టి ఉంది. బీరువా కూడా పగులగొట్టి ఉంది. అందులోని మూడు తులాల పుస్తెల తాడు కనిపించలేదు. శ్యాంసుందర్ ఫిర్యాదుతో కేసును ఎస్సై రాజారాం దర్యాప్తు చేస్తున్నారు.

మహిళలకు వర్క్‌షాప్

వైరా టౌన్, ఫిబ్రవరి 23: వైరాలోని నిరుద్యోగ మహిళలకు శ్రీకన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో శుక్రవారం వర్క్‌షాపును ప్రొడక్టివిటీ కౌన్సిల్ నిర్వహించింది. జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, ఏపీసీసీ కోఆర్డినేటర్ సత్యం, శిక్షకులు వీరబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు

వైరా టౌన్, ఫిబ్రవరి 23: స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఠాగూర్ విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమిత భూముల పరిశీలన

వైరా టౌన్, ఫిబ్రవరి 23: పట్టణంలోని 2,3 వార్డులకు చెందిన కొందరు తమ ఇళ్ల పక్కనే ఉన్న వైరా రిజర్వాయర్ శిఖం భూములను ఆక్రమించారు. తాము పేదలమంటూ, నివాసం కోసమని గుడిసెలు వేసుకున్నారు. వీటిని వైరా గిర్దావర్-1 ఎం.వెంకటేశ్వర్లు శుక్రవారం పరిశీలించారు. ఆక్రమణదారుల వివరాలు సేకరించారు.

ముగిసిన కరాటే శిక్షణ

సత్తుపల్లి, ఫిబ్రవరి 23: పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో బాలికల కరాటే శిక్షణ శుక్రవారంతో ముగిసింది. 75 మంది శిక్షణ పొందారని, అందులో 10 మంది బాలికలు ప్రతిభ కనబర్చారని కరాటే మాస్టర్ పిచ్చయ్య తెలిపారు. బాలికలకు హెచ్ఎం సరోజిని బహుమతులు అందజేశారు. అదేవిధంగా జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సర విద్యార్థులకు కరాటే శిక్షకురాలు నడ్డి శైలజ శిక్షణ ఇచ్చారు.

గ్యాస్ వినియోగదారులకు అవగాహన సదస్సు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 23: మండలంలోని జింకలగూడెంలో శుక్రవారం ఇండేన్ గ్యాస్ కంపెనీ ఆధ్వర్యంలో వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మంది వినియోగదారులకు జడ్పీటీసీ బెల్లం శ్రీనివాసరావు కొత్త గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు.

సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 23: డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మంజూరు చేసిన నిధులతో పలు సీసీ రోడ్ల నిర్మాణాలకు స్థానిక ప్రజాప్రతినిధులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. జమలాపురంలో రూ.5 లక్షలు, రామన్నపాలెంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించనున్నారు. ఎంపీపీ దేవరకొండ శిరీష తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 23: స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థినులకు ఎస్‌జేకేఎం కళాశాల డైరెక్టర్ దండెం సత్యనారాయణరెడ్డి పరీక్ష ప్యాడ్లు, పెన్నులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యార్థినులు మంచిగా చదువుకొని భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. హెచ్ఎం జీవీఎన్ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి'

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 23: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును సీపీఐ నాయకుడు దండు ఆదినారాయణ కోరారు. ఈ మేరకు మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

నేడు 'హార్వెస్ట్ ప్రైమరీ' వార్షికోత్సవం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 23: నగరంలోని హార్వెస్ట్ ప్రైమరీ క్యాంపస్ వార్షికోత్సవ వేడుకలను శనివారం నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ పోపూరి రవి మారుత్ శుక్రవారం ఒక ప్రకటనలోతెలిపారు. ముఖ్య అతిథులుగా డీఈవో సోమశేఖరశర్మ, చైర్మన్ యలమంచిలి నాగమణి పాల్గొననున్నట్లు చెప్పారు.

మధిరలో వాహనాల తనిఖీలు

మధిర, ఫిబ్రవరి 23: స్థానిక ఎస్సై సంధ్య తన సిబ్బందితో కలిసి శుక్రవారం తెల్లవారుజామున పట్టణంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. మధిరలో మత్తు పదార్థాలు విక్రయిస్తున్నారనే సమాచారం అందడంతో తెల్లవారుజామునే ప్రతి షాపునూ తనిఖీ చేశారు. అనంతరం రోడ్లపై నెంబర్ ప్లేట్లు లేకుండా నడుపుతున్న వాహనాలు అదుపులోకి తీసుకున్నారు.

సాయుధ పోరాటయోధుడు మృతి

బోనకల్లు, ఫిబ్రవరి 23: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రైతాంగ సాయుధ పోరాటయోధుడు మచ్చ వైకుంఠం (95) శుక్రవారం రాత్రి మృతిచెందారు. ఆయన మృతి పట్ల వామపక్ష నాయకులు సంతాపం తెలిపారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి

శ్రావణ్ (ఫైల్)

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 23 : మండలంలో ఇద్దరు యువకులు వేర్వేరు ప్రాంతాల్లో మృతిచెందిన ఘటనలు శుక్రవారం చోటుచేసుకున్నాయి. వివరాల్లోకెళ్తే.. గురువారం గడ్డిగుట్ట సమ్మక్క- సారలమ్మ జాతరకు వెళ్లిన వినోదుల శ్రావణ్(22) వాగులో స్నానం చేసేందుకు దిగి లోతు ఎక్కువగా ఉండడంతో మునిగిపోయాడు. పోలీస్‌శాఖ, స్థానికులు గాలింపుచర్యలు చేపట్టగా శుక్రవారం ఉదయం శ్రావణ్ మృతదేహం లభ్యమైంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదేవిధంగా మండలంలోని తోకబండాల పంచాయతీకి చెందిన గొప్ప చలపతి(20) గ్రామ పరిసరప్రాంతంలో అనుమానాస్పదస్థితిలో మృతిచెంది ఉన్నాడు. చుట్టుపక్కల మందు బాటిళ్లు ఉన్నాయి. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 23: మండల కేంద్రంలోని బాపనకుంట గ్రామానికి చెందిన కుమ్మరకుంట్ల సత్యం (50) కుటుంబ కలహాలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు మణుగూరు పోలీసులు శుక్రవారం తెలిపారు. వారి కథనం ప్రకారం.. మణుగూరు బొగ్గు లారీ ఆఫీసులో విధులు నిర్వహించే సత్యం నాలుగు రోజులుగా మద్యం తాగుతూ విధులకు వెళ్లకుండా తిరుగుతున్నాడు. మద్యం మానేసి డ్యూటీకి వెళ్లాలంటూ కుటుంబసభ్యులు మందలించడంతో మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి భార్య శాంతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ప్రొక్లెన్, లారీల సీజ్

పాల్వంచ, ఫిబ్రవరి 23 : మండలంలోని పునుకుల గ్రామం వద్ద అక్రమంగా మట్టి తవ్వుతుండగా సమాచారం అందుకున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, హచ్చా శుక్రవారం దాడులు నిర్వహించారు. ప్రొక్లెన్‌తోపాటు లారీలను సీజ్ చేశారు. వాటిని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.

పీఎం కిసాన్‌కు ఈ కేవైసీ చేయించాలి

దమ్మపేట, ఫిబ్రవరి 23: పీఎం కిసాన్ లబ్ధిదారులతో ఈ-కేవైసీ చేయించాలని వ్యవసాయ విస్తరణాధికారులను జిల్లా వ్యవసాయాధికారి బాబురావు ఆదేశించారు. మండలంలోని మల్కారం రైతు వేదికలో అశ్వారావుపేట డివిజన్‌లోని ఏఈవోలతో శుక్రవా సమీక్ష సమావేశం నిర్వహించారు. యాసంగి పంటలను పరిశీలించి రైతులకు సూచనలు ఇవ్వాలన్నారు. అనంతరం.. వేరుశనగ, వరి పంటలను పరిశీలించారు. ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఏడీఏ అష్జల్ బేగం, ఏవో చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

దమ్మపేట, ఫిబ్రవరి 23: మండలంలోని నాయుడుపేట శివారులో పేకాట శిబిరంపై శుక్రవారం రాత్రి ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి, సిబ్బంది దాడి చేశారు. జూదరులు తమ మొబైల్ ఫోన్లు, బైక్‌లు, రూ.5,060 వదిలేసి పారిపోయారు. ఫోన్లు, బైక్ నంబర్ల ఆదారంగా నలుగురిపై కేసు నమోదు చేశారు.

అభివృద్ధికి రూ.22 కోట్లు మంజూరు

దమ్మపేట, ఫిబ్రవరి 23: అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి రూ.22 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. ఆయన శుక్రవారం గండుగులపల్లిలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎంపీపీ సోయం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి విజయభవాని జాతర

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 23: మండలంలోని నారంవారిగూడెం కాలనీలోగల విజయభవాని ఆలయ వార్షిక జాతర శనివారం నుంచి 28వ తేదీ వరకు జరగనుంది. దీనికి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. జాతర రోజుల్లో అర్చకులు మేడూరి సాంబశివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఉంటాయని ఆలయ వ్యవస్థాపకులు గేదల విష్ణుమూర్తి, గేదల ఆనంద్‌కుమార్, గేదల సురేష్‌కుమార్ తెలిపారు.

విద్యార్థినికి సన్మానం

ములకలపల్లి, ఫిబ్రవరి 23: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి గణిత పోటీల్లో ములకలపల్లి గ్రామానికి చెందిన రుద్రం శ్రేష్ఠ (8వ తరగతి) నాలుగోస్థానం సంపాదించింది. ఆమెను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం అభినందించి సన్మానించారు.

డ్రామా పోటీల్లో 'కేజీబీవీ' ప్రథమం

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 23: ఈ నెల 19న ఖమ్మంలో ఉమ్మడి జిల్లా స్థాయి డ్రామా పోటీలను ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ నిర్వహించింది. స్థానిక కేజీబీవీ విద్యార్థినుల బృందం విజేతగా నిలిచింది. ఈ బృందాన్ని పాఠశాలలో శుక్రవారం ప్రత్యేకాధికారి కవిత, ఉపాధ్యాయులు అభినందించారు.

సింగరేణి ఏరియా జీఎం పర్యటన

పని ప్రదేశాన్ని పరిశీలిస్తున్న జీఎం జాన్ ఆనంద్

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 23: సింగరేణి జేకే ఉపరితల గనిలోని బేస్ వర్క్‌షాప్, డంపర్ సెక్షన్ ఎస్ అండ్ డి సెక్షన్ స్క్రాప్ యార్డ్‌లో ఏరియా జీఎం జాన్ ఆనంద్ శుక్రవారం పర్యటించారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణకు సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, కఠినంగా వ్యవహరించాలని అన్నారు. సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి పాల్గొన్నారు.

పెన్షనర్స్ డే

డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

చంద్రుగొండ, ఫిబ్రవరి 23: తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (టీఎస్ జీఆర్ఈఏ) ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లాప నరిషత్ ఉన్నత పాఠశాలలో పెన్షనర్స్ డే జరిగింది. హోమియోపతి డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను, ఎస్‌బీఐ మేనేజర్ రఘురామ్‌ను చంద్రుగొండ యూనిట్ అధ్యక్షుడు కాళ్లూరి సుధాకర్‌రావు సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నాయకులు మోహన్‌రావు, నారాయణరావు, వెంకటేశ్వరరావు, మురళీప్రసాద్, లక్ష్మి, కోటేశ్వరశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.